సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం
e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 07 అక్టోబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 232

## బ్రహ్మోత్సవాలనూ వదలని బకాసురులు

# వెంకన్న సన్నిధిలో పందికొక్కులు

- బ్రహ్మోత్సవాలకు వచ్చింది 5.69లక్షల మంది భక్తులు...
- అన్నప్రసాదం పేరుతో రాసిన దొంగలెక్క 21లక్షలు!
- విస్తరాకుల కొనుగోళ్లలోనూ జె-గ్యాంగ్ మాయాజాలం
- 2019లో ఒక్కో ఆకు రూ.1.17పైసలు... ప్రస్తుతం 1.89పైసలు
- ఏడుకొండలవాడి సాక్షిగా అడుగడుగునా దోపిడీ పర్వమే!

4



98శాతం హామీలను అమలు చేసినట్లు

## నిరూపిస్తే రాజీనామా చేస్తా!

సిఎం, మంత్రులకు ఎమ్మెల్సీ అశోక్ బాబు సవాల్!



7

మరో నైజీరియాగా మారనున్న ఏపి

## బడ్జెటేతర అప్పులు రూ.4లక్షల కోట్లు

రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి యనమల



6

కేసు వివరాలు లేకుండా

## సీఐడీ ఇచ్చిన నోటీసులు చెల్లవు!

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



10

# మహాపురుషుడి మైలురాళ్లు



## మాండలిక వ్యవస్థ రూపకల్పన

బ్రిటిషువారు వదిలి వెళ్ళిన తాలూక వ్యవస్థను
రద్దు చేస్తూ, 25 మే 1985న
"మాండలిక వ్యవస్థను" ప్రవేశపెట్టి
పరిపాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన
పరిపాలనా దక్షుడు
అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## విదేశీ విద్య–2016

4,528 మంది
దిగువ, మధ్యతరగతి
విద్యార్థులకు
విదేశాలలో
ఉన్నత విద్యను
అభ్యసించే అవకాశం
కల్పించిన మొదటి
ముఖ్యమంత్రి
మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్


బాల బాలికలను
దేశభక్తి పూరితులైన
మంచి నడవడి,
ఉన్నత విద్యా విశేషాలు కలిగిన
ఆదర్శ పౌరులుగా
తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం.
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : నేత కార్మికులకు
నెలకు రూ.2వేలు
108
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
3.5 లక్షల మంది
నేత కార్మికులుంటే
సగం మందికి కూడా
ఇవ్వలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

## బ్రహ్మోత్సవాలను వదలని బకాసురులు

# వెంకన్న సన్నిధిలో పందికొక్కులు!

- బ్రహ్మోత్సవాలకు వచ్చింది 5.69లక్షల మంది భక్తులు...
- అన్నప్రసాదం పేరుతో రాసిన దొంగలెక్క 22లక్షలు!
- విస్తరాకుల కొనుగోళ్లలోనూ జె-గ్యాంగ్ మాయాజాలం
- 2019లో ఒక్కో ఆకు రూ.1.17పైసలు... ప్రస్తుతం 1.89పైసలు
- ఏడుకొండలవాడి సాక్షిగా అడుగడుగునా దోపిడీ పర్వమే!

TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI
PUBLIC RELATIONS DEPARTMENT
SRIVARI ANNUAL BRAHMOTSAVAMS 2022

| SL.No. | Particulars | 2022 (8 days) 27-9-2022 to 4-10-2022 |
|---|---|---|
| 1. | SRIVARI DARSHAN | 5,68,735 Pilgrims |
| 2. | HUNDI | Rs.20,43,09,400-00 |
| 3. | ANNAPRASADAM | 20,99,096 Nos. |
| 4. | No. of Pilgrims had TONSURED | 2,20,816 Nos. |
| 5. | RECEPTION (ACCOMMODATION) | 42,203 Rooms |

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి)

లక్షకోట్ల ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకుని 16 నెలలు చిప్పకూడుతిని బెయిల్‌పై తిరుగుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఏ ఆదాయ మార్గాన్ని వదలడం లేదు. చివరకు కోట్లాదిప్రజలు పరమ పవిత్రంగా భావించే తిరుమల కొండను సైతం ఆదాయవనరుగా మార్చుకున్నారు. వాములు తినే స్వాములకు పచ్చి గడ్డి పలహారం అన్నట్లుగా వేలకోట్లు దోచుకున్న జె-గ్యాంగ్ ఏడు కొండలవాడి ఆలయాన్ని వదలడం లేదు. కంచే చేనుమేసిన చందంగా తన బాబాయ్ వైవి సుబ్బారెడ్డిని ఛైర్మన్‌గా, తన జిల్లాకే చెందిన ధర్మారెడ్డిని ఈఓగా నియమించుకొని వెంకన్న సన్నిధిలో అడ్డగోలు దోపిడీ పర్వానికి తెరలేపారు. భగవంతుడంటే భక్తి, భయ మూ రెండులేని జె-గ్యాంగ్ తిరుమల వెంకన్న అన్నప్రసాదం నుంచి విస్తరాకుల వరకు అన్నింటా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. తాజాగా జరిగిన తిరుమల వెంకన్న బ్రహ్మోత్సవాలను సైతం వదలని దొంగలముఠా బాగోతం ఆధారాలతో సహా మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

### 10లక్షల భోజనాలు ఎవరుతిన్నారు?

పరమ పవిత్రమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు జీవితంలో ఒక్కసారైనా వెళ్లి తరించాలని భక్తజనకోటి కలలుగంటారు. ప్రతిఏటా మాదిరిగానే ఏ ఏడాది కూడా టిటిడి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. 2020, 2021 సంవత్సరాల్లో కోవిడ్ కారణంగా నిరాడంబరంగా నిర్వహించగా, మూడేళ్ల తర్వాత ఈసారి బ్రహ్మోత్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలని టిటిడి భావించింది. ఇసుకలో నుంచి వేలకోట్లు కొట్టేయవచ్చని నిరూపించిన జె-గ్యాంగ్ తిరుమల బ్రహ్మోత్సవాల్లో సైతం తమ చేతివాటానికి పదునుపెట్టింది. గతనెల 27వతేదీ నుంచి ఈనెల 4వతేదీవరకు (8రోజులు) తిరుమల బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు, టిటిడి చేసిన ఏర్పాట్లపై నిన్నటి రోజున(5-10-2022)న ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటుచేసి తాము బ్రహ్మోత్సవాల్లో చేసిన ఏర్పాట్లపై ఒక నోట్ విడుదల చేశారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు 5,68,738మంది హాజరయ్యారని, ఈ 8రోజుల్లో 20.43కోట్ల రూపాయల హుండీల ద్వారా ఆదాయం లభించిందని తెలిపారు. అంతవరకు బాగానే ఉంది. ఆ కిందకు వెళ్తేనే అసలు మతలబు కనిపించింది. బ్రహ్మోత్సవాల్లో 20,99,093 (దాదాపు 21లక్షలమంది)కి అన్నప్రసాదం అందించినట్లు ఆ నోట్‌లో తెలిపారు. సాధారణంగా తిరుమలకు వచ్చే భక్తుల్లో గరిష్టంగా 60శాతం మంది మాత్రమే టిటిడి అన్నప్రసాదం స్వీకరిస్తారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులంతా రెండుపూటలా టిటిడి వారందించే అన్న ప్రసాదం స్వీకరించారని అనుకున్నా 11లక్షల భోజనాలు మాత్రమే అవుతాయి. మరి ఏ లెక్కన 21లక్షలమంది అన్నప్రసాదం స్వీకరించారని టిటిడి అధికారులు లెక్కలు రాశారో వారికే ఎరుక. దీనినిబట్టి దాదాపు 10లక్షల భోజనాలను దొంగలెక్కలు రాసి జె-గ్యాంగ్ బొక్కేసినట్లు స్పష్టమవుతోంది. ఒకరోజు దాతలపేరుతో రెండుపూటల అన్నదానానికి టిటిడి 30లక్షల రూపాయలు వసూలు చేస్తోంది. రోజూ 50వేలమంది భోజనం చేస్తారన్న అంచనాతో ఈ సొమ్ము నిర్ణయించారు. సగటున ఒక్కొక భోజనానికి అయ్యే ఖర్చు 30రూపాయలుగా నిర్ణయించారు. దీనినిబట్టి బ్రహ్మోత్సవాల్లో 10లక్షల భోజనాలను పెట్టకుండానే పెట్టినట్లు దొంగలెక్కలు రాసినట్లు వారిచ్చిన గణాంకాలను బట్టే స్పష్టమవుతోంది. బ్రహ్మోత్సవాల్లో అన్నప్రసాదం పేరుతో జె-గ్యాంగ్ బొక్కింది అక్షరాలా 3కోట్లరూపాయలు.

### పుష్పాలంకరణ పేరుతోనూ భారీ దోపిడీ!

బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల వెంకటేశ్వరునికి పుష్పాలంకరణ పేరుతో కూడా జె-గ్యాంగ్ భారీ దోపిడీకి పాల్పడినట్లు సమాచారం ఉంది. బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదిరోజులపాటు వేంకటేశ్వర స్వామి ఆలయం, స్వామివారి అలంకరణకు దాదాపు 35టన్నుల పూలను ఉపయోగించినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ పూల అలంకరణ కోసం టిటిడి దాదాపు 3కోట్లరూపాయలు వెచ్చించింది. వాస్తవానికి టిటిడి బ్రహ్మోత్సవాల్లో వాడిన పూల అలంకరణకు వాడిన నమూనాలను ఉత్పత్తిదారులకు పంపి మేం వివరాలు సేకరించగా, ఎనిమిదిరోజులకు అలంకరణ పనివారితో కలిపి 1.3 కోట్లరూపాయలు మాత్రమే ఖర్చవుతుందని తెలిపారు. మిగిలిన 1.7కోట్ల రూపాయలు ఎవరి ఖాతాలోకి వెళ్లాయి?

### విస్తరాకుల్లోనూ జె-గ్యాంగ్ మాయాజాలమే!

తిరుమల సన్నధిలో జె-గ్యాంగ్ గత మూడేళ్లుగా వ్యవస్థీకృత దోపిడీకి పాల్పడుతోంది. చివరకు అన్నదానానికి ఉపయోగించే విస్తరాకులను సైతం వారు వదలడం లేదు. అంతా పద్ధతిప్రకారమే జరిగిందని చూపిస్తూ తమవారు తప్ప ఇతర పోటీదారులెవరూ సరఫరాకు ముందుకు రాకుండా చేసి భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. 2018 సెప్టెంబర్ నుంచి 2019 అక్టోబర్ నడుమ టిడిపిహయాంలో తిరుమలలో అన్నదానానికి వినియోగించే విస్తరాకుల కోసం పారదర్శకంగా టెండర్లు పిలిచి రూ.1.17 చొప్పున 1.10కోట్ల విస్తరాకులు కొనుగోలు చేశారు. ఇక వైసిపి ప్రభుత్వం, కొత్త పాలకమండలి బాధ్యతలు స్వీకరించాక అక్టోబర్ 2019నుంచి మే 2021 మధ్య ఒక్కో విస్తరాకు ధర ఏకంగా 50శాతానికి పైగా పెరిగిపోయింది. ఒక్కో విస్తరాకును రూ.1.62రూపాయలు పెట్టి కొనుగోలు చేశారు. కాగా, 11-7-2022న నిర్వహించిన బోర్డు మీటింగ్ లో 1.5కోట్ల విస్తరాకుల కొనుగోళ్లకుగాను ఒక్కో విస్తరాకుకు రూ.1.89రూపాయల టెండరును ఆమోదించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంతో పోలిస్తే ఒక్కొక విస్తరాకు అదనంగా ఇస్తున్న మొత్తం 72పైసలు. పైగా దీనికి రివర్స్ టెండరింగ్ ముసుగుకూడా తగిలించారు. విస్తరాకుల టెండర్లలో పోటీలో ఉన్న శ్రీ పద్మావతి ప్లాంటెయిన్ లీవ్స్ (తిరుపతి) వారు రూ.2.04కు, చంద్రగిరికి చెందిన సురేఖ ప్లాంటెయిన్ లీవ్స్ వారు రూ.1.98కి, రేణిగుంట శ్రీ సాయి ప్లాంటెయిన్ లీవ్స్ వారు 1.94కి కోట్ చేశారు. తర్వాత రివర్స్ ఆక్షన్ కు వెళ్లగా రేణిగుంట శ్రీ సాయి ప్లాంటెయిన్ లీవ్స్ వారు 1.89పైసలకు కోట్ చేస్తే ఆ టెండరును ఆమోదించారు.

### ఆ సొమ్మంతా ఎవరిజేబుల్లోకి వెళ్లింది?

2016 ఏప్రిల్‌లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని పాలకవర్గం కోటి విస్తరాకులకు ఖరారుచేసిన టెండరు విలువ 90పైసలు మాత్రమే. 2018 సెప్టెంబర్ వరకు గరిష్టంగా 99పైసలకు టెండర్లు ఖరారు చేశారు. 2018 సెప్టెంబర్ నుంచి 19 అక్టోబర్ వరకు కేవలం 18పైసలు అదనంగా విస్తరాకుల టెండరు ఖరారుచేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో (2016-19నడుమ) మూడేళ్లలో ఏడాదికి సగటున ఒక్కొక విస్తరాకు ధర 9పైసలు పెరిగితే, వైసిపి ప్రభుత్వం వచ్చాక ఏకంగా ఏడాదికి సగటున 24పైసలు పెంచేశారు. ఈ సొమ్మంతా ఎవరి జేబుల్లోకి వెళుతుందో తేల్చాల్సిన సమయం ఆసన్నమైంది. స్వతంత్ర సంస్థతో పూర్తిస్థాయి విచారణ జరిపిస్తే టిటిడిలో తిష్టవేసిన జె-గ్యాంగ్ అవినీతి బయటకొచ్చే అవకాశముంది.



కిడ్నీ సమస్య పరిష్కారానికి ఐసిఎంఆర్

## రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయండి

**వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శికి చంద్రబాబునాయుడు లేఖ**

అమరావతి, అక్టోబర్ 6 (చైతన్య రథం): ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో కిడ్నీ సమస్య పరిష్కారానికి ఐసిఎంఆర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు డిపార్ట్ మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్ సెక్ర టరీకి, ఐసిఎంఆర్ కి లేఖరాశారు. లేఖ సారాం శం ఇలా ఉంది. ఎ.కొండూరు మండలంలో పెద్ద సంఖ్యలో ప్రజలు కిడ్నీ సమస్యల బారిన పడుతు న్నారు. ఈ కారణంగా ఈ ప్రాంతంలోని గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల ప్రజలు తీవ్ర అనారో గ్యం పాలవుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక పరిశోధనా బృందాన్ని పంపి క్షేత్ర స్థాయిలో పరిశోధన చేయాలి. పెరిగిన సమస్య తీవ్రత దృష్ట్యా సమగ్ర పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల ప్రాణాలు తీస్తున్న కిడ్నీ సమస్యకు పరిష్కారం చూపాలని చంద్రబాబు నాయుడు కోరారు.

## ఆరుగురు యువకుల మృతి కలిచివేసింది

**సూర్యలంక బీచ్ ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు**

అమరావతి, అక్టోబరు 6(చైతన్యరథం): బాపట్ల సూర్యలంక బీచ్ లో విహారానికి వెళ్లి విజయవాడ సింగ్ నగర్ కు చెందిన ఆరుగురు యువకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మృతులంతా పేద కుటుంబాలకు చెందిన వారని గురువారం ఆయన ట్వీట్ చేశారు. చేతికి అందివస్తారనుకున్న పిల్లలను కోల్పోయిన ఆ యువకుల కుటుంబాలకు జరిగిన నష్టం అపారమన్నారు. పండుగ వేళ బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పర్యాటక కేంద్రాల వద్ద ప్రభుత్వం తగు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# లోకేష్‌ను కలిసిన అనంతపురం టిఎన్ఎస్ఎఫ్ నేతలు

**అక్రమ కేసులపై యువనేతకు వివరించిన నాయకులు**

అనంతపురం, అక్టోబర్ 6 (చైతన్య రథం): అనంతపురం జిల్లాకు చెందిన టిఎన్ఎస్ఎఫ్ నేతలు గురువారం హైదరాబాద్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందు లను వారు లోకేష్ దృష్టికి తెచ్చారు. ఇటీవల పార్టీ విద్యార్థి సంఘనాయకులపై అక్రమంగా రౌడీ షీట్ ఓపెన్ చేయడంపై లోకేష్ ఆరా తీశారు. అనంతపు రం జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కేసులకు భయపడకుండా ప్రజలపక్షాన పోరాడాలని, మీలాంటి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు. రాబో యేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, మన ప్రభుత్వం వచ్చాక అందరికీ వడ్డీతో సహా చెల్లిద్దామని, ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. లోకేష్‌ను కలిసిన



వారి లో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పర శురాం, అనంతపురం జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్య క్షుడు గుత్తా ధనుంజయనాయుడు, కురుబ సంగం నాయకు రాలు శివ బాల తదితరులు ఉన్నారు.

# నెల్లూరు టిడిపి అధ్యక్షుడు సుబ్బారావు గుప్తా కారుపై వైసిపి రౌడీల దాడి

## కారు అద్దాలు ధ్వంసం



నెల్లూరు, అక్టోబర్ 6 (చైతన్య రథం): నెల్లూరు నగర టిడిపి అధ్య క్షుడు ధర్మవరం సుబ్బారావు కారుపై పట్టపగలు వైసిపి గూండాలు దాడి చేసి ధ్వంసంచేశారు. నెల్లూరు 47వ డివిజన్ నారాయణరావుపేట గుప్తా పార్కు సెంటర్ కంసాలి వీధిలో నగర టిడిపి అధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు గుప్తా నివాసముం టున్నారు. గురువారం మధ్యాహ్నం 2.30గంల సమయంలో ఇంట్లో మహి ళలు, చిన్న పిల్లలు ఉండగా ఇంటిముందు పార్కు చేసి న కారు అద్దాలను వైసిపిరౌడీలు మూకుమ్మడిగా వచ్చి ధ్వంసం చేసి వెళ్లిపోయారు. నెల్లూరులో టిడిపి నాయ కులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా ఈ దాడికి తెగబడ్డారు. ధర్మవరం సుబ్బారా వు మాట్లాడుతూ... తన 40సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇటువంటి దౌర్జనకర పాలన ఇదివరకెన్న డూ చూడలేదన్నారు. అర్ధరాత్రివేళ వైసీపికి చెందిన గంజాయి బ్యాచ్ తమ ప్రాంతంలో చేస్తున్న ఆగడాలు భరించలేకపోతున్నామని, ఈ విషయాన్ని ఎన్నో సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఆత్మహత్యాయత్నంచేసిన వ్యాపారికి దూండీరాకేష్ పరామర్శ

ఏలూరు, అక్టోబర్ 6 (చైతన్యరథం): ఏలూరులో రెండు రోజుల క్రితం ఎక్కలి మురళీకృష్ణ చిరువ్యాపారి జె-ట్యాక్స్ వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేష్ బాధితుడ్ని



పరామర్శించారు. భారీ ఎత్తున జె టాక్స్ కట్టాలని వైసీపీ నాయకులు కొంత మంది యూట్యూబ్ ఛానెల్ వారి ద్వారా బెదిరించగా జె టాక్స్ కట్టలేక మురళీ కృష్ణ ఆత్మహత్య ప్రయత్నం చేశారు. రాష్ట్ర వాణిజ్యవిభాగం నేత దూండీ రాకేష్ గురువారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.

### మరో నైజీరియాగా మారనున్న ఏపి

# బడ్జెటేతర అప్పులు రూ.4లక్షల కోట్లు

### రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి సభ్యులు యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. అభివృద్ధిని అటకెక్కించారని గురువారం ఒక ప్రకటనలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం నుంచి వృత్తులు, వ్యాపారాలు అన్నింటినీ సంక్షోభంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వందలాది వృత్తుల్లోని ప్రజల జీవనం అస్తవ్యస్తంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర భవిష్యత్ అంధకారం కావడం తథ్యమన్నారు. ప్రజలపై భారాలు, నిలిచిపోయిన అభివృద్ధితో నైజీరియా, జింబాంబ్వే కంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ తయారవుతుందని పేర్కొన్నారు.



తాజాగా కాగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఏపీ ప్రభుత్వ అప్పులు అసాధారణంగా పెరిగాయని తెలిపారు. మూల ధనవ్యయం మాత్రం దారుణంగా తగ్గిపోయిందన్నారు.రెవెన్యూ పడిపోయిందని, జీ.ఎస్.డి.పి., తలసరి ఆదాయం సింగిల్ డిజిట్‌కు దిగజారిపోయినట్లు వివరించారు. ఓపెన్ బారోయింగ్స్ 130 శాతంపైగా పెరిగాయని తెలిపారు.ఆఫ్ బడ్జెట్‌బారోయింగ్స్ రూ.4లక్షల కోట్లవరకు చేసినట్లుపేర్కొన్నారు.

## బడ్జెట్‌లో చూపించని అప్పులు

బడ్జెట్‌లో అప్పులు చూపించకుండా ప్రజల్నిమోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ చర్యలను 15వ ఆర్థిక సంఘం తూర్పారబట్టిందన్నారు. మూడున్నర సంవత్సరాల్లో రూ.8లక్షల కోట్ల వరకు అప్పులు చేశారని, అయినా ప్రజల ఆదాయం పెరగలేదని, అభివృద్ధీ జరగలేదని ఆందోళన వ్యక్తంచేశారు.ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్న పన్నుల ఆదాయం ఎటు పోతోందో కూడా లెక్కల్లేవన్నారు. ప్రభుత్వం ఎడా పెడా చేస్తున్న అప్పులకు, వచ్చే ఆదాయానికి సంబంధం లేకుండా పోయిందని తెలిపారు. ఇబ్బడి ముబ్బడిగా చేస్తున్న అప్పుల కారణంగా ప్రస్తుతం సంవత్సరానికి రూ.50 వేల కోట్లకు పైగా వడ్డీలే చెల్లించాల్సి వస్తోందన్నారు. భవిష్యత్తులో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు చేరే ప్రమాదముందని పేర్కొన్నారు. లక్ష కోట్లు వడ్డీలే చెల్లిస్తే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలన్నారు.

ఎఫ్.ఆర్.బి.ఎం. చట్టం ప్రకారం రాష్ట్ర అప్పులు జి.ఎస్.డి.పి.లో 35 శాతం మించకూడదని, అయితే, వైసీపీ ప్రభుత్వం 2021మార్చి నాటికి చేసిన అప్పులు 44.04 శాతానికి చేరుకున్నట్లు వివరించారు. అప్పులు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయడమంటే రాష్ట్ర ఆర్థిక స్థితి అధ్వాన్నంగా ఉందని అర్థమవుతోందన్నారు. తీసుకున్న అప్పుల్లో దాదాపు 81శాతం సొమ్మును కేవలం రెవెన్యూఖర్చుల కోసం వినియోగించడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని తెలిపారు. మూడున్నరేళ్లలో రాష్ట్ర తలసరి అప్పు రూ.67 వేలకు చేరిందన్నారు. 2020-21ఆర్థిక సంవత్సరంలో 331 రోజులు అప్పులు చేయాల్సి రావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. రిజర్వు బ్యాంకువద్ద రాష్ట్రం ఉంచాల్సిన కనీస నగదు నిల్వ రూ.1.94 కోట్లు 330 రోజులకు పైగా మెయింటైన్ చేయలేకపోయారని తెలిపారు.

## రాష్ట్రంలో పెరిగిన ద్రవ్యోల్బణం

రాష్ట్రం గతంలో ఎన్నడూ ఎదుర్కోని స్థాయిలో ద్రవ్యోల్బణం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. పండగ పూటకూడా పస్తులుండే పరిస్థితి నెలకొందన్నారు.ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని, ఆర్థిక అసమానతలు తీవ్రమయ్యాయని తెలిపారు. ప్రజల అప్పులు పెరిగాయని, పేదరికం, నిరుద్యోగం పెరిగిందని, రాష్ట్రం అతలాకుతలం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఉద్యోగ నోటిఫికేషన్లు, పెట్టుబడుల ఆకర్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు లోటు లేకుండా ఉండేదని, స్వయం ఉపాధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు.డ్వాక్రా వ్యవస్థకు రూ.10 లక్షల వరకు రుణాలు అందడంతో సుమారు కోటి మంది మహిళలు స్వయం ఉపాధి సాధించేలా ముందడుగులు వేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలకు రాష్ట్ర వాటా కలిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల్లోని పేదయువత,మహిళలకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించినట్లు పేర్కొన్నారు.

## పెరిగిన పెట్టుబడుల ఉపసంహరణలు

ప్రస్తుతం కొత్త పరిశ్రమల ఏర్పాటు ప్రశ్నార్థకమైందన్నారు. ఉన్న పరిశ్రమలను కమిషన్ల కోసం బెదిరిస్తుండడంతో పెట్టుబడులు ఉపసంహరణలు పెరిగినట్లు తెలిపారు. విశాఖలో ఏర్పాటు కావాల్సిన లులూ, అదానీ డేటా సెంటర్, ప్రకాశం జిల్లా నుంచి ఏసియన్ పల్ప్ పేపర్ మిల్, కియా అనుబంధ సంస్థలు సహా ఎన్నో ప్రఖ్యాత కంపెనీల ద్వారా దక్కాల్సిన ఉపాధి రాష్ట్ర ప్రజలకు దూరం చేశారని నిప్పులు చెరిగారు. ప్రత్యేక హెూదా సాధించడం ద్వారా ఉద్యోగ విప్లవం సాధించవచ్చన్న హామీని గాలికి వదిలేశారని మండిపడ్డారు. కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వేజోన్ వంటి సంస్థల విషయంలో మాట తప్పి మడమ తిప్పి ప్రజల్ని మోసం చేసినట్లు విమర్శించారు.

ఆదాయం పెంచుకోవడం, సంపద సృష్టించుకోవడం ద్వారానే భవిష్యత్తుకు భరోసా అనే కనీస సిద్ధాంతాన్ని పక్కన పెట్టి అప్పులు పెంచు కుంటూ పోతున్నారన్నారు. సంపద సృష్టి గాలికి వదిలేసి విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు, కాకినాడ పోర్టు, ఆర్టీసీ స్థలాలు, మార్కెట్లు, ప్రభుత్వ భవనాలు వంటి విలువైన ప్రభుత్వ ఆస్తుల్ని సొంత వారికి కట్టబెట్టి జేబుల్లో వేసుకుంటున్నట్లు ఆరోపించారు. ఇటువంటి విధానాలు రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారబోతున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు.

# అమరావతే రాష్ట్రానికి ఏకైక రాజధాని

### మహాపాదయాత్రకు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘీభావం

అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): అమరావతే రాష్ట్రానికి ఏకైక రాజధానిగా ఉండాలన్న ఆశయంతో చేపట్టిన అమరావతి నుంచి అరసవల్లి పాదయాత్రకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య ఆధ్వర్యంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘీభావం తెలిపింది. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంలో కొనసాగుతున్న పాదయాత్ర వద్దకు వారు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతే కొనసాగాలన్నారు. అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని చెప్పారు. పాదయాత్ర దిగ్విజయం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ముక్కలు చేస్తున్నారని, అభివృద్ధిని పట్టించుకోవడం మానేశారన్నారు. రైతుల పాదయాత్ర అరసవల్లి చేరే వరకు ప్రతి గ్రామంలోని బ్రాహ్మణ కుటుంబాలు సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. 36 వేల ఎకరాల భూములు త్యాగం చేసి వెయ్యి రోజులుగా న్యాయం చేయమని కోరుతున్న రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం అన్నారు. అమరావతే రాజధానిగా ఉంటుందని ఆ రోజు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి తర్వాత మూడు రాజధానులు అంటూ మోసం చేశారని మండిపడ్డారు. పైగా న్యాయం కోరిన రైతులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గం అని ఆనందసూర్య అన్నారు.

## 98శాతం హామీలను అమలు చేసినట్లు

# నిరూపిస్తే రాజీనామా చేస్తా!

- సీఎంకు, మంత్రులకు సవాల్ విసిరిన టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు
- సీఎం జగన్‌రెడ్డి సంక్షేమమంతా రంగు కాగితాలకే పరిమితం



అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): ఎన్నికల హామీలు 98 శాతం అమలుచేశామని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, వాటి పూర్తి సమాచారం, లబ్ధిదారుల వివరాలతో సహా ప్రజల ముందు ఉంచే ధైర్యం ఉందా అని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...

రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైనా సరే డ్రిప్ ఇరిగేషన్‌కు ఈ ప్రభుత్వం రూపాయి సాయం చేసిందని నిరూపిస్తే, నా పదవికి రాజీనామా చేస్తానని వ్యవసాయ మంత్రికి, ముఖ్యమంత్రికి సవాల్ విసురుతున్నా. అధికారం కోసం అలవికాని హామీలతో ఏపీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక వారికి నరకం చూపిస్తున్నాడు. జగన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి అంతా రంగు కాగితాలకే పరిమితం. ఎన్నికల హామీలు అమలు చేశామని ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పడం హాస్యాస్పదం. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి, హామీలు ఇప్పటికే అమలుచేశామని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నాడు. ఆ సంక్షేమం అంతా అంకెలగారడీ, రంగుకాగితాలకే పరిమితమని ఘంటాపథంగా చెప్పగలం.

### రైతులు మొదలు ఉద్యోగుల వరకు అందరికీ పంగనామాలే

రైతు భరోసా కింద ప్రతి రైతుకి రూ.15వేలు ఇస్తామన్న జగన్‌రెడ్డి, రూ.7,500లతో సరిపెట్టాడు. కేంద్రం ప్రకటించక ముందే రైతు భరోసా సాయం రూ.15వేలు ఇస్తానన్న జగన్‌రెడ్డి, తీరా ఏరుదాటాక తెప్పతగలేసినట్లు కేంద్రమిచ్చే కిసాన్ యోజన సొమ్ముతో కలిపి రూ.15వేలని నాలుక మడత పెట్టేశాడు. గత ప్రభుత్వంలో అన్నదాతలకు రూ.లక్ష వరకు వడ్డీలేని రుణాలు,మూడు లక్షల వరకు పావలా వడ్డీ కింద రుణాలిచ్చారు. జగన్‌రెడ్డి వచ్చాక పావలా వడ్డీ రుణానికి మంగళం పాడేశాడు. ఆక్వా రంగానికి ఇస్తున్న విద్యుత్ సబ్సిడీ, డీజిల్ రాయితీని తొలగించారు. మోటార్లకు మీటర్లు బిగించి, రైతుల మెడకు ఉరితాళ్లు బిగించడానికి కూడా ఈ ముఖ్యమంత్రి వెనుకాడలేదు. అదేమంటే నాణ్యమైన విద్యుత్ కోసమంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నారు.

పెద్ద పళ్లెంలో అన్నం పెడుతున్నామని గొప్పలు చెప్పడం కాదు, ఎంత ఆహారం, ఎందరికి పెడుతున్నామన్నదే ప్రధానం. 2019-20 నుంచి ఇప్పటివరకు రూ.8 లక్షలకోట్లు అప్పులు చేసిన ముఖ్యమంత్రి, గత ప్రభుత్వం అమలుచేసినన్ని పథకాలు ఎందుకు అమలుచేయలేదు? జగన్‌రెడ్డి చెబుతున్న పథకాల అమలు, సంక్షేమం అంతా ప్రకటనలకే పరిమితం. ఈ ముఖ్యమంత్రి ఒకచేత్తో రూపాయి ఇస్తూ, మరోచేత్తో 30 రూపాయలు లాక్కుంటున్నాడని ప్రజలకు బాగా అర్థమైంది.

టీడీపీ ప్రభుత్వం ఏటా రైతు రథం కింద ట్రాక్టర్లు పంపిణీ చేస్తే, జగన్మోహన్‌రెడ్డి మూడేళ్లయ్యాక మొక్కుబడిగా అరకొరా పంపిణీ చేశాడు. రైతు ఇన్‌పుట్ సబ్సిడీ, ధరల స్థిరీకరణ నిధి, గిట్టుబాటు ధరల మాటేమిటి?. గోదావరి జిల్లాల్లో ఇప్పటికీ రైతులకు ధాన్యం కొనుగోళ్ల తాలూకా డబ్బులివ్వలేదు.

### జాబ్ క్యాలండ్ విషయంలో నిరుద్యోగులను మోసం చేశారు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వంలో ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని చెప్పినవారు, ఇప్పుడేమో 75వేల ఉద్యోగాలు మాత్రమే ఖాళీలున్నాయంటున్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగుల్ని మోసగించారు. టీడీపీ హయాంలో ఇచ్చిన నిరుద్యోగభృతికి మంగళం పాడారు. ప్రత్యేక హోదాతో ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇప్పుడేమో హోదా అడగడానికే బెంబేలెత్తుతున్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీని కేవలం రెండు జిల్లాల్లోనే అమలుచేస్తే, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఎన్టీఆర్ వైద్యసేవ పథకాన్ని రాష్ట్రమంతా అమలుచేశారు. ప్రజలకు ఎన్ని కట్టుకథలు చెప్పినా, ఎన్ని రంగు కాగితాలు పంచినా, వారిజీవన విధానం మెరుగు పడలేదని జగన్మోహన్ రెడ్డి గ్రహించాలి.

### ఎంతమందికి సాయం చేశారో చెప్పగలరా?

డ్రైవర్లు, నేతకార్మికులు, దర్జీలు, మత్స్యకారులు రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారు. మీరు ఎంతమందికి సాయం చేశారో చెప్పగలరా? కళ్యాణమస్తు పథకానికి కూడా సవాలక్ష కొర్రీలు. హామీల అమలుపై ఏ మంత్రి బహిరంగచర్చకు వస్తారో రావచ్చు.

కొంగను విందు భోజనానికి పిలిచి నక్క మోసం చేసినట్లుగా ముఖ్యమంత్రి సంక్షేమం పేరుతో ప్రజలను మోసగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో జగన్ సర్కారు పూర్తిగా రివర్స్ గేర్‌లో నడిచింది. సీపీఎస్ రద్దు చేయలేం. జీపీఎస్ అనే పరిస్థితికి వచ్చారు. పోలవరం నిర్మాణంపై కూడాగతంలో మంత్రిగా ఉన్న అనిల్‌కుమార్ ప్రగల్భాలు పలికి, ఇప్పుడు పత్తాలేకుండా పోయాడు. రాష్ట్రంలోని పీడీ ఖాతాల్లోని సొమ్ముని దారిమళ్లించి పథకాలకు వినియోగించారు తప్ప ఏ కార్పొరేషన్‌కు సొంతంగా నిధులు కేటాయించలేదు. ముఖ్యమంత్రి బటన్ నొక్కుళ్లతో ప్రజలంతా సంతోషంగా ఉంటే, సొంతపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను జగన్‌రెడ్డి ఎందుకు తిడుతున్నాడు? 'గడపగడపకు' అంటూ ప్రజల ముందుకు వెళ్తున్నవారికి చీపుర్లు, చెప్పులతో కూడిన స్వాగతాలు ఎందుకు లభిస్తున్నాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని అశోక్‌బాబు నిలదీశారు.

### పథకాలను కులాలవారీగా అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే

సంక్షేమ పథకాలను కులాలవారీగా అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గత ప్రభుత్వంలో అవే కులాలకు ఎంత లబ్ధి కలిగింది, ఇప్పుడు ఎంత కలుగుతుందో ముఖ్యమంత్రి వాస్తవాలు చెప్పగలడా? పథకాలు, హామీల అమల్లో ఎంత పారదర్శకత, ప్రజలకు ఎంత ప్రయోజనం ఒనగూరిందన్నది ప్రభుత్వమే చెప్పాలి.

రాష్ట్రంలో కోటి 67లక్షల కుటుంబాలకు, రూ.లక్షా 36వేల కోట్ల లబ్ధి చేకూర్చినట్లు జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రులంటున్నారు. నవరత్నాలకు పెట్టిన ఖర్చులో కూడా కులాలవారీ లెక్కలే చెప్పడం నిజంగా సిగ్గుచేటు. బీసీలకు రూ.లక్షా 37వేల కోట్లు ఖర్చు పెట్టామంటున్న జగన్మోహన్‌రెడ్డి, ప్రత్యేకంగా వారి సంక్షేమం, ఉన్నతి కోసం తనపాలనలో ఏం చేశాడో చెప్ప గలడా? బీసీ సబ్ ప్లాన్ ఏమైంది.? కార్పొరేషన్ల ద్వారా ఎంత మందికి స్వయం ఉపాధి కల్పించారు. ఎంత మందికి కార్పొరేషన్ల ద్వారా లబ్ధి చేకూర్చారో సమాధానం చెప్పాలి. 2019-20లో విత్తనాలు దొరక్క అనంతపురంలో రైతులు చనిపోయారు.

మరణించినవారి కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారమన్నారు. ఇప్పటికీ ఇవ్వలేదు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పైసా సాయంచేసిన దాఖలాలు లేవు. జీడీపీ, తలసరి ఆదాయంలో దేశంలోనే రాష్ట్రం అత్యంత దారుణంగా దిగజారిపోయింది.

# ఎస్పీ బాలు విగ్రహాన్ని తక్షణమే పునరుద్ధరించాలి

## వైఎస్ విగ్రహాలకు లేని అనుమతులు ఇతర విగ్రహాలకు ఎందుకు?

## అనుమతిలేని వైఎస్ విగ్రహాలను టీడీపీ రాగానే తొలగిస్తాం

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): సంగీతాభిమానులు, కళాకారుల హృదయాల్ని గాయపరిచేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. కళాకారులు, కవులు, రచయితలు, మహానుభావులంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎందుకింత చులకనభావమని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... గుంటూరు మథర్ థెరిస్సా సెంటర్‌లోని గానగంధర్వ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని అనుమతి లేదంటూ ఈ ప్రభుత్వం విచక్షణారహితంగా తొలగించింది. బాలు విగ్రహాన్ని తొలగించి, మరుగుదొడ్డి వద్ద పెట్టడం ఆ మహనీయుడిని ఘోరంగా అవమానించడం కాదా? బాలసుబ్రహ్మణ్యం లాంటి వ్యక్తి తెలుగు చిత్రపరిశ్రమకు చేసిన సేవలకు సంతసించి, ఆయన్ని అమితంగా గౌరవించాల్సిందిపోయి, విగ్రహాలు తొలగించి, ఇలాఅవమానిస్తారా? వాస్తవానికి బాలు విగ్రహ ఏర్పాటు సమయంలో సంగీత ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన గొప్పవ్యక్తికి సముచిత గౌరవం లభించిందని అందరూ భావించారు. కానీ, ఈ ప్రభుత్వం ఎస్పీ బాలు విగ్రహం తొలగింపుతో మహనీయుడిని ఘోరంగా అవమానించి, సంగీతాభిమానులు, కళాకారుల మనసులను బాధపెట్టింది.

బడుగు వర్గాలకోసం పాటుపడిన బీ.పీ.మండల్ విగ్రహాన్నికూడా గతంలో ఈ ప్రభుత్వం అలానే తొలగించింది. బీసీ రిజర్వేషన్ల సాధకుడైన బీ.పీ.మండల్ చేసిన సేవలు గుర్తించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందా? జగన్ ప్రభుత్వానికి మహనీయులు, వారి త్యాగాలు, సేవలంటే ఎందుకంత చులకన? ఈ ప్రభుత్వానికి కూల్చడం, విధ్వంసంచేయడంపై ఉన్న శ్రద్ధ, ఆసక్తి నిర్మించడం, కట్టడం, ఏర్పాటుచేయడం లాంటి అంశాలపై లేదు. తొలగించడం, కూల్చడం, విధ్వంసం చేయడం జగన్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్మోహన్ రెడ్డి విధ్వంసం బాలసుబ్రహ్మణ్యం, బీ.పీ.మండల్ విగ్రహాల తొలగింపు వరకు కొనసాగింది. అనేక పథకాలను రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, విజయవాడ ఆరోగ్యవిశ్వవిద్యాలయానికి ఉన్న ఎన్టీఆర్ పేరు రద్దు చేసేవరకు నిదరపోలేదు.

### వైఎస్ విగ్రహాలకు లేని అనుమతులు ఇతర విగ్రహాలకు ఎందుకు?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు లేని అనుమతులు ఇతర మహనీయుల విగ్రహాలకే ఎందుకు? రాష్ట్రవ్యాప్తంగా వేల కొలది ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు అన్ని అనుమతులు ఉన్నాయా? బీ.పీ.మండల్, బాలసుబ్రహ్మణ్యం వంటి వారి విగ్రహాల ఏర్పాటుకు అనుమతిలేని విషయం ఇప్పుడు ఈ ప్రభుత్వానికి తెలిసిందా? టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విగ్రహాలను, అనుమతిలేకుండా ఏర్పాటుచేసిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను తొలగిస్తుంది. పోలీసులు విగ్రహాల తొలగింపుకు ట్రాఫిక్ కారణాలు చెప్పడం సిగ్గుచేటు. ట్రాఫిక్ సమస్యలు ఇతర నేతల విగ్రహాల ఏర్పాటుతో రావడంలేదా? గాయకుడిగానే కాకుండా, నటుడిగా, నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాలసుబ్రహ్మణ్యం వంటి వ్యక్తిని అవమానించడం తగదు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహతొలగింపు వివాదంపై ప్రభుత్వపెద్దల నుంచి సానుకూల ప్రకటన రాకపోవడం తీవ్ర విచారకరం. దేవుడి విగ్రహాల విషయంలో కూడా ఈ ప్రభుత్వం దారుణంగా ప్రవర్తిస్తోంది. గుంటూరులో వినాయకుడి విగ్రహాలను కూడా అనుమతులు లేవంటూ చెత్తకుప్పల్లో పడేసిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానిదే. రామతీర్థంలో రాములవారి విగ్రహం తలనరికిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పగలరా?

### పరాకాష్టకు చేరిన రాజారెడ్డి రాజ్యాంగ దారుణాలు

జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న రాజారెడ్డి రాజ్యాంగం దారుణాలకు పరాకాష్టగా మారింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో జకీర్ అనే మైనారిటీ యువకుడు చనిపోతే, అతని మృతదేహాన్ని కాలితో తొక్కుతూ డీఎస్పీ చైతన్య కర్కశంగా వ్యవహరించడం రాక్షసత్వం కాదా? ఈ చర్యతో జగన్ రెడ్డికి, ఆయన ప్రభుత్వానికి ముస్లిం మైనారిటీలపై ఉన్న గౌరవం ఏపాటిదో రుజువైంది. జగన్మోహన్ రెడ్డి తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికే ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నాడేమోనని అనిపిస్తోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, ఉపాధి, ఉద్యోగాల కల్పన, రైతులు, మహిళలకు అవసరమైన సంక్షేమం అమలుచేయడం చేతగాకనే ప్రభుత్వపెద్దలు విగ్రహాలతో రాజకీయంచేస్తున్నారా అన్న సందేహం ప్రజలకు కలుగుతోందని సయ్యద్ రఫీ అన్నారు.



## మహిళా కమిషన్‌ను రాజకీయ విమర్శల కోసం వాడుకుంటున్న చైర్ పర్సన్

### తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత

అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): రాజకీయ లబ్ధి ఉన్నప్పుడే మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందిస్తున్నారని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. ఎక్కడెక్కడ వైసీపీకి రాజకీయంగా ఉపయోగపడతానో, అక్కడ మాత్రమే బయటకు వచ్చి రాజకీయ విమర్శలు చేస్తాను అని నిర్ణయించుకున్నావా అని ఆమె గురువారం ఒకప్రకటనలో వాసిరెడ్డి పద్మను ప్రశ్నించారు. నేడు సత్యసాయి జిల్లాలో జరిగిన ఘటనకు స్పందించారు సంతోషం. పార్టీలకతీతంగా మహిళలను వేధించేది ఎవరైనా చర్యలు తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. అతను వాలంటీర్ అయినా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయినా, ఎంపీ అయినా, సీఎం అయినా.. ఎవరైనా ఖచ్చితంగా శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో దాదాపుగా 40 వరకు అఘాయిత్యాలు జరిగాయని, నిందితుల్లో వాలంటీర్లు, వైసీపీ నాయకులు ఉన్నారని, సామూహిక అత్యాచారం చేసి, హత్యలు చేసిన ఘటనలు కూడా ఉన్నాయని వివరించారు. అయితే ఇన్ని ఘటనలు జరిగినా నువ్వు స్పందించావా అని వాసిరెడ్డి పద్మను ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్థానిక సీఐ ఒక మహిళను దారుణంగా కొడితే, ఇక్కడి మహిళా కమిషన్ సభ్యురాలు కూడా స్పందించారని, కేసు నమోదుచేయమని జాతీయ మహిళాకమిషన్ కూడా ఆదేశించచినట్లు తెలిపారు. మహిళాకమిషన్ చైర్ పర్సన్ మాత్రం నోరు మెదపలేదన్నారు. స్నేహలత అనే ఎస్సీ యువతిని చంపి,కిరాతకంగా కాల్చినప్పుడు, తేజస్విని అనే ఫార్మసీ విద్యార్థినిని గ్యాంగ్ రేప్ చేసినప్పుడు, ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన డర్టీ ఎంపీ గోరంట్ల మాధవ్ కేసప్పుడు తమరు ఎక్కడున్నారు అని అడిగారు. వైసీపీ వాళ్ళ అఘాయిత్యాలకు పాల్పడినప్పుడు అజ్ఞాతవాసంలోకి వెళ్ళి పోతారని మండిపడ్డారు. ఇతరుల గురించైతే మాత్రం ఒంటికాలి మీద లేచివస్తారని విమర్శించారు. నిష్పాక్షికంగా, రాగ ద్వేషాలకు అతీతంగా విధులు నిర్వర్తించడం అంటే ఇదేనా అనిప్రశ్నించారు.సిగ్గు పడండని హితవుపలికారు. కేవలం సత్యసాయి జిల్లా, ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఘటనలు తెలియజేస్తున్నానని, వీటిలో ఎప్పుడైనా, ఒక్కసారైనా స్పందించావా చూసుకోవాలన్నారు.వీళ్ళందరూ ఆడపిల్లలు కారా? ఈ స్త్రీలకు నీ కమిషన్ పనిచేయదా? అని అడిగారు. మీకు మనస్సాక్షి ఉంటే ప్రశ్నించుకోండని పేర్కొన్నారు. అందరు మహిళలను సమానంగా చూసి,సమన్యాయం చేయాలని వంగలపూడి అనిత హితవుపలికారు.

# అమరావతి రైతుల పాదయాత్రను విజయవంతం చేస్తాం!

## రాజమండ్రిలో అఖిలపక్ష నేతల రౌండ్ టేబుల్ సమావేశం



రాజమండ్రి, అక్టోబర్ 6 (చైతన్య రథం): ఈ నెల 16 తేదీన తూర్పు గోదావరి జిల్లాకు రానున్న అమరావతి రైతుల మహాపాదయాత్రను విజయవంతం చేయడానికి జిల్లాప్రజలంతా తరలిరావాలని మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ గురువారం రాజమండ్రిలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి వైసిపి మినహా అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ... అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి జగన్ అమరావతిపై ప్లేట్ మార్చారు... కుల రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అమయాకులైన ఉత్తరాంధ్ర ప్రజలను వికేంద్రీకరణ పేరుతో రెచ్చగొడుతున్నారని, మూడున్నరేళ్లలో మూడు ఇటుకలు కూడా పెట్టని జగన్ ఏ ఉద్దేశంతో మూడు రాజధానుల పేరుతో నాటకాలు ఆడుతున్నారో విజ్ఞులైన ప్రజలు గమనించాలని కోరారు. అమరావతి రైతు పాదయాత్రకు సంపూర్ణ మద్దతుప్రకటించారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగాలో అమరావతి యాత్రను జయప్రదం చేస్తామని అన్నారు. మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ ప్రభుత్వం అభూతకల్పనలతో అమరావతిని ఒక సామాజికవర్గం వారిదిగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతోందని అన్నారు. అయిదు ఎస్సీ నియోజక వర్గాల నడుమ అమరావతి రాజధాని ఉందన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రైతుల పాదయాత్రకు ఘనస్వాగతం పలుకుతామని, దుష్ట శక్తుల పన్నాగాలు ఫలించబోవని అన్నారు. జనసేన నాయకుడు కందుల దుర్గేష్ మాట్లాడుతూ... అమరావతే రాజధానిగా ఉండాలని కిందిస్థాయిలో వైసిపి నేతలు, కార్యకర్తలు కూడా కోరుకుంటున్నారని, అయితే వారు జగన్ కు భయపడి నోరుమెదపడం లేదన్నారు. రైతుల పాదయాత్రకు తమపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారని, జనసైనికులంతా అమరావతి రైతులపక్షాన నిలబడతామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మురళీధర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమరావతి రాజధానిగా ప్రకటిస్తుందని,రాష్ట్రవిభజన సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని అన్నారు. ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాంతాలమధ్య చిచ్చుపెడుతూ మూడురాజధానుల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారని అన్నారు. కోర్టులు ఎన్నిసార్లు మొట్టినా ఆయనకు బుద్దిరావడం లేదన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు జాన్సన్‌బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ రైతుల పాదయాత్రకు విద్యార్థి, యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని, రాజమండ్రిలో జరిగే పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదంచేస్తామని చెప్పారు. టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ... రాజధానిపై అధికారంలో లేనపుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడటంజగన్మోహన్‌రెడ్డి దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు పరిమి రాధాకృష్ణ మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్రలో తామంతా భాగస్వాముల మవుతామని తెలిపారు. కార్యక్రమంలో రాజానగరం టిడిపిఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ,సిపి ఐఎంఎల్ న్యూడె మోక్రసీ నాయకులు కిరణ్‌కుమార్, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి సునీల్,జట్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమణ,రైతుసంఘం రాష్ట్రసమితి సభ్యులు బొమ్మసాని రవిచంద్ర, అమరా వతి జెఏసి నాయకులు గద్దే తిరుపతిరావు,గౌరనేని స్వరాజకాపు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న మహాపాదయాత్ర

## ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు సంఘీభావం

ఉంగుటూరు, అక్టోబర్ 6 (చైతన్య రథం): అమరావతి నుంచి అరసవల్లికి రాజధాని రైతులు చేపట్టిన పాదయాత్ర గోదావరి జిల్లాల్లో విజయవంతంగా ముందుకు సాగుతోంది. గురువారం ఉదయం 08:30 గంటలకు ఉంగుటూరు మండలం సరిపల్లె నుంచి పాదయాత్ర ప్రారంభ మైంది. మధ్యాహ్నం పాములపర్రులో భోజన విరామం తీసుకున్నారు. అనంతరం పాములపర్రు నుంచి ప్రారంభమై ఉండి నియోజకవర్గం పెదఅమిరం వరకు పాదయాత్ర కొనసాగింది. ఉండి టిడిపి ఎమ్మెల్యే రామరాజు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పెద అమిరం లో అమరావతి జెఏసి నేత శివారెడ్డి మాట్లాడుతూ...ఎండా,వాన లెక్కచేయకుండా ప్రజలు మహా పాద యాత్రకు బ్రహ్మరథం పడుతు న్నారని ఆనందం వ్యక్తంచేశారు. దసరా రోజున రాజధాని ప్రాంత మహి ళలు ప్రత్యేక పూజలు నిర్వహించారని అన్నారు. ఎన్నికల ముందు జగన్ అమరావతి రాజధానిగా ఉండడానికి అంగీకారం తెలపలేదా అని ప్రశ్నిం చారు. 24రోజులుగా మా పాదయాత్ర కొనసాగుతుంటే.. మాపై మాటల దాడి చేయడమే వైసిపి వాళ్ళు పనిగా పెట్టుకున్నారు.. రోడ్లు వేయలే నోడు మూడు రాజధానులు ఎలా కడతారని ప్రశ్నించారు.



**నేటి మహాపాదయాత్ర సాగేదిలా..!**

అమరావతి రైతుల మహాపాదయాత్ర 25వరోజు శుక్రవారం ఉదయం 8గంటలకు ఉండి నియోజకవర్గంలోని పెద అమిరం నుంచి ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం విస్సాకోడూరులో భోజన విరామం తీసుకుంటారు. అనంతరం భీమవరం నియోజకవర్గం వీరవాసరం వరకు పాదయాత్ర కొనసాగుతుంది.

# ఐప్యాక్, బ్లూ మీడియా ట్రాప్‌లో పడొద్దు...

## హీరోలు, వారి అభిమానుల వివాదాల్లో టీడీపీ కార్యకర్తలు తలదూర్చొద్దు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబర్ 6 (చైతన్య రథం): ఐప్యాక్, బ్లూ మీడియా వలలో చిక్కుకోవద్దని పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, సోషల్ మీడియా యాక్టివిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టీడీపీ అందరిదీ అని స్పష్టం చేశారు. మన పార్టీలో అన్ని మతాల వారు, కులాల వారు, ప్రాంతాల వారు, వేర్వేరు రంగాలకు చెందిన ప్రఖ్యాత వ్యక్తులు, నటుల అభిమానులు కూడా ఉంటారని వెల్లడించారు. ఒక పార్టీగా మన పోరాటం ప్రభుత్వ వైఫల్యాలు, ప్రభుత్వ అరాచకాలపై అని అచ్చెన్నాయుడు వివరించారు. మన పోరాటం వైసీపీ ప్రభుత్వంతోనే అని ఉద్ఘాటిం చారు. మన దృష్టంతా ఆ లక్ష్యంపైనే ఉండాలి తప్ప, హీరోల గురించి, వారి అభిమానుల గురించి వెటకారం, ద్వేషంతో కూడిన మాటలు మాట్లాడడం కానీ, పోస్టులు చేయడం కానీ చేయవద్దని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. హీరోలు, వారి అభిమానుల వివాదాల్లోకి తల దూర్చవద్దని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తద్వారా ప్రత్యర్థి పక్షానికి లాభం చేకూర్చకుండా సుశిక్షితులైన సైనికుల్లా పోరాడదామని పిలుపునిచ్చారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్న ఉమ్మడి లక్ష్యం కోసం కలసికట్టుగా పోరాడదామని తెలిపారు. పార్టీలోని అందరి అభిప్రాయాలను గౌరవిద్దామని పేర్కొన్నారు.



## మళ్లీ ఫేక్ ప్రచారం మొదలుపెట్టిన వైసీపీ పేటీఎం కుక్కలు

### టీడీపీ నేత బుద్దా వెంకన్న

అమరావతి, అక్టోబరు 6 (చైతన్యరథం): వైసీపీ పేటీఎం కుక్కలు మళ్లీ ఫేక్ ప్రచారం మొదలుపెటాయని టీడీపీ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. హిజ్రాలపై దాడి అంటూ తనపై వైసీపీ పేటీఎం గ్యాంగ్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన గురువారం ట్విట్టర్‌లో ఖండించారు.జగన్‌రెడ్డి ఒక అసమర్థ పాలకుడని తెలిపోవడంతో వైసీపీ ట్రేడ్ మార్క్ అయిన ఫేక్ ప్రచారానికి తెరలేపిందన్నారు. టీడీపీ నాయకులే లక్ష్యంగా అసత్య వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేసి శునకానందం పొందుతున్నారని పేర్కొన్నారు.

# కారణాలు చెప్పకుండా సిఐడి ఇచ్చిన నోటీసులు చెల్లవు

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



అమరావతి, అక్టోబర్ 6 (చైతన్య రథం): ఏపీ సీఐడీ అధికారులు ఇచ్చిన 41ఏ నోటీసుపై చింతకాయల విజయ్ సీఐడీకి లేఖ రాశారు. ఈ లేఖను అందించేందుకు సీఐడీ కార్యాలయానికి వెళ్లిన విజయ్ తరఫు న్యాయవాదులు దాదాపు 4గంటల పాటు కార్యాలయంలోనే వేచి ఉన్నా సిఐడి అధికారులు వారిని కలవలేదు. అధికారులు లేఖ తీసుకోకపోవడంతో తపాల్‌లో ఇచ్చి వెళ్లారు. విజయ్‌కు ఏపీ సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులు చెల్లవని ఈ సందర్భంగా న్యాయవాదులు స్పష్టం చేశారు. ఆ నోటీసులో ఎలాంటి వివరాలు లేవని పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ, క్రిమినల్ కేసుల వివరాలు తెలపాలని విజయ్ లేఖలో కోరారు. తన నివాసంలోకి అక్రమంగా సీఐడీ పోలీసులు చొరబడ్డారని ఆరోపించారు. తన కుమార్తెను బెదిరించారని, డ్రైవర్‌ను కొట్టారని, తన పిల్లల్ని సంరంక్షించే వారిపట్ల దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విజయ్‌కు కానీ, అతని కుటుంబ సభ్యులకుకానీ 41ఏ నోటీసులు ఇవ్వాలని.. ఇంట్లో పని మనుషులకు నోటీసు అందజేస్తే అది చెల్లదని ఆయన తరఫు న్యాయవాది కోటేశ్వరరావు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలేవీ నోటీసులో పొందుపర్చ లేదని, కేవలం విజయ్.. అతని కుటుంబ సభ్యులను భయపెట్టేందుకే నోటీసులు ఇచ్చినట్టు కనిపిస్తోం దన్నారు. విజయ్ తరఫున న్యాయవాదులుగా తాము సీఐడీ కార్యాలయానికి వెళితే పోలీసులు పట్టించుకో లేదన్నారు.నాలుగుగంటల పాటు కార్యాలయంలోనే వేచి చూసినా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని,చేసేదిలేక విజయ్ రాసిన లేఖను సీఐడీ కార్యాలయంలోని తప్పాల్‌లో ఇచ్చి వెనుదిరిగామని కోటేశ్వరరావు తెలిపారు.

# గురజాల, ప్రత్తిపాడు ఇన్‌చార్జిలతో చంద్రబాబు సమీక్ష





అమరావతి, అక్టోబర్ 6 (చైతన్య రథం): పల్నాడు జిల్లా గురజాల, తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. గురజాల నియోజకవర్గ పరిస్థితులపై అక్కడి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు సంతృప్తికరంగా ఉందని, పార్టీ కార్యక్రమాల వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత ఉందని, ఈ సమ యంలో ప్రజలకు అండగా ఉండి వారిని చైతన్య వంతం చేయాలన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్ చార్జి వరుపుల రాజాతో అధినేత మాట్లాడుతూ నియో జకవర్గంలో పార్టీకార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయని, ఇదే వేగాన్ని కొనసాగించాల్సిందిగా సూచించారు. బాక్సయిట్ మైనింగ్ మాఫియాపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు.

## జాతీయం
## NATIONAL NEWS

### నా భార్య కూడా ఎల్జీ రాసినన్ని

# ప్రేమ లేఖలు రాయలేదు: కేజ్రీవాల్

### కేజ్రీవాల్, బీజేపీ మధ్య ట్వీట్ల వివాదం



న్యూఢిల్లీ: ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వినయ్ కుమార్ సక్సేనా, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్య వివాదం ఇప్పుడు బీజేపీ, కేజ్రీవాల్ మధ్య ట్వీట్ల వివాదంగా మారింది. కేజ్రీవాల్ గురువారం ఎల్జీ సక్సేనాపై ట్విటర్ వేదికగా విరుచుకుపడ్డారు. "మీరు రాసినన్ని ప్రేమ లేఖలు నా భార్య కూడా నాకు రాయలేదు" అని సక్సేనాను ఉద్దేశించి పేర్కొన్నారు. రోజూ ఎల్జీ తిడుతున్నన్ని తిట్లను తన భార్య కూడా తనను తిట్టడం లేదని, "కాస్త చల్లబడండి" అని ట్వీట్ చేశారు. గడచిన ఆరు నెలల్లో ఎల్జీ తనకు రాసినన్నిప్రేమ లేఖలను తన భార్య తన జీవితం మొత్తంలో రాయలేదన్నారు. "మీరు కాస్త చల్లబడి మీ సూపర్ బాస్‌కు కూడా చెప్పండి" అని కోరారు. దానిపై బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతోపాటు పలువురు నేతలు కూడా ట్విటర్ వేదికగా స్పందించారు. కేజ్రీవాల్ పై ట్వీట్ కు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ విధంగా విమర్శించడం ఎల్జీని అవమానించినట్లేనని పేర్కొన్నారు. తాగుబోతు లేదా పనికిరాని భర్తను కొద్ది కాలం తరువాత భార్య తిట్టడం మానివేస్తుందని, తండ్రి మాత్రం మానరని మనోజ్ తివారీ ట్వీట్ చేశారు. కాగా, కేజ్రీవాల్, సక్సేనా మధ్య వివాదం గత కొద్దికాలంగా కొనసాగుతూనే ఉంది. మద్యం పాలసీ, బస్సు కొనుగోలు నుంచి విద్యుత్ సబ్సిడీ వరకు ఇద్దరి మధ్య కొత్త వివాదం మొదలైంది.



### ముంబై ఎయిర్‌పోర్టులో రూ.100 కోట్ల విలువైన

# హెరాయిన్ పట్టివేత

ముంబై: డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ మొత్తంలో మత్తు మందు హెరాయిన్ పట్టుకున్నారు. దాని విలువ రూ.100 కోట్లకుపైనే ఉంటుందని అంచనా. ఆఫ్రికన్ దేశమైన మలావీ నుంచి ఖతార్ మీదుగా ముంబైకి వస్తున్న ఓ వ్యక్తి దేశంలోకి మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు కాపు కాసి ఈ హెరాయిన్‌ను పట్టుకున్నారు. ఇద్దరు మలావీ ప్రయాణికుల లగేజీని తనిఖీ చేయగా కేరళకు చెందిన జాన్ అనే వ్యక్తి ట్రాలీలోని బ్యాగులలో దాచిన 16 కిలోల హెరాయిన్‌ను గుర్తించారు. విచారణలో జాన్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఢిల్లీలోని ఒక హోటల్‌లో బసచేసిన ఒక మహిళను కూడా అరెస్టు చేశారు. జాన్‌తో ముంబై వారికి ఎవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అన్న విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు.

# విషమంగా ములాయం సింగ్ ఆరోగ్యం



న్యూఢిల్లీ: సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రి గురువారం ఆయన ఆరోగ్యంపై బులిటెన్ విడుదల చేసింది. ములాయం ప్రస్తుతం ఐసీయూలోనే ఉన్నట్లు తెలిపింది. వివిధ అంశాలకు సంబంధించిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ములాయం సింగ్‌కు చికిత్స కొనసాగిస్తున్నట్లు వివరించింది. తీవ్ర అనారోగ్యానికి గురైన ములాయం కొద్ది రోజుల క్రితం ఈఆస్పత్రిలో చేరారు. అక్టోబరు 2న ఆయనను ఐసీయూకు తరలించారు. ములాయం భార్య సాధ్నా గుప్తా ఈ ఏడాది జులై నెలలో మరణించారు. ఊపిరి తిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న గుప్తా గురుగ్రామ్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ములాయం మూడు సార్లు యూపీ ముఖ్యమంత్రిగా సేవలందించారు. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో రక్షణ శాఖ మంత్రిగా పని చేశారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి 10 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం మెయిన్‌పురి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఎంపీగా కొనసాగడం ఇది ఏడోసారి. ములాయం సింగ్ యాదవ్ పొలిటికల్ సైన్స్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ చేశారు.

# విషాహారం తిన్న ముగ్గురు చిన్నారుల మృతి

### విషాహారం తిన్న ముగ్గురు చిన్నారుల మృతి

### మరో 11 మందికి తీవ్ర అస్వస్థత

### తమిళనాడులో విషాదం

తిరుప్పూర్: తమిళనాడులోని తిరుప్పూర్‌లో వివేకానంద సేవాలయంలో బుధవారం సాయంత్రం పొంగల్ తిన్న చిన్నారులు ముగ్గురు గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. మరో 11మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పొంగల్ తిన్న తర్వాత పిల్లలు వాంతులు చేసుకున్నారు. తెల్లవారుజామున ఇద్దరు పిల్లలు సేవాలయంలోనే మృతిచెందారు. మిగిలిన చిన్నారులు ఇళ్ల వద్ద తెల్లవారు జామున వాంతులుచేసుకున్నారు. వారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలో ఒక బాలుడు ప్రాణాలు వదిలాడు. ప్రస్తుతం 11 మంది పిల్లలు చికిత్స పొందుతున్నారు. వీరంతా 10-14 ఏండ్ల మధ్య వయస్సు వారే. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.






### ఈక్వెడార్ జైలు ఘర్షణల్లో

## 21 మంది ఖైదీల మృతి

**66 మంది గాయాలు**



ఈక్వెడార్: ఈక్వెడార్‌లో ఖైదీల మధ్య మూడు రోజులపాటు కొనసాగిన ఘర్షణల్లో 21 మంది మరణించారు. దేశంలోని జైళ్లలో ఇటీవల జరిగిన ముఠా హింసలో ఐదుగురు పోలీసు అధికారులు సహా 66 మంది గాయపడ్డారని అధికారులు గురువారం తెలిపారు. బుధవారం జరిగిన తాజా పోరులో కనీసం ఐదుగురు ఖైదీలు మరణించగా, 23 మంది గాయపడ్డారని ఆ దేశ జైలు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో ఐదుగురు పోలీసులు ఉన్నారు. గ్వాయాక్విల్ ఓడరేవు నగరానికి ఈశాన్యంగా 300 కిలోమీటర్లు(186 మైళ్ళు) దూరంలో ఉన్న సెంట్రల్ ఈక్వెడార్‌లోని లటాకుంగా నగరంలోని మరో ఈక్వెడార్ జైలులో సోమ, మంగళవారాల్లో జరిగినఘర్షణల్లో 16మంది మరణించగా, 43 మంది గాయపడ్డారు. గ్వాయా క్విల్‌లో తిరుగుబాటును అణిచివేసేందుకు 900మంది పోలీసులు, సైనికులను మోహరించారు. ఈక్వెడార్ జైళ్లలో ఇక్కడ మెక్సికన్ కార్టెల్స్‌తో సంబంధాలున్న మాదకద్రవ్యాల ముఠాలు అధిపత్యం కోసం పోటీ పడతాయి. తరచుగా కత్తులతో ఒకరిపై ఒకరు దాడులకు దిగుతుంటారు. కొన్నిసార్లు శిరచ్ఛేదం వంటి కఠినమైన సంఘటనలు కూడా చోటుచేసుకుంటాయి. ఫిబ్రవరి 2021 నుండి ఈక్వెడార్ జైళ్లలో జరిగిన ఘర్షణల్లో దాదాపు 400 మంది ఖైదీలు మృతిచెందారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఒకే ఒక్క అల్లర్లు లాటిన్ అమెరికన్ చరిత్రలో అతిపెద్ద రక్తపాతాల్లో ఒకటి. కొంతమంది ఖైదీలు పేలుడు పదార్థాలతో గాయపడ్డారు, ఇది జైలులో నిర్మాణాత్మకమైన నష్టాన్ని కలిగించిందని జైలు అధికారులు తెలిపారు. 13,000 కంటే ఎక్కువ మందిని కలిగి ఉన్న పెద్ద కాంప్లెక్స్‌లో దాదాపు 7,000 మంది ఖైదీలను కలిగి ఉన్న గుయాస్ 1లోని 12 విభాగాల్లో ఖైదీలు ఘర్షణపడ్డారు. గుయాక్విల్ జైలులో నిర్ణీత సామర్థ్యం కంటే 20శాతం అధికంగా ఖైదీలను ఉంచారు.



### రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో

## యూరోపియన్ దేశాల శిఖరాగ్ర సమావేశం

ప్రాగ్ (చెస్ రిపబ్లిక్): ఆగ్నేయంలోని కాకసస్ నుండి వాయువ్యంలో ఐస్‌లాండ్ వరకు 44 దేశాలతో కూడిన యూరప్ దేశాల పొలిటికల్ కమ్యూనిటీ సమావేశం గ్రాండ్ ప్రాగ్ క్యాజిల్ కాంప్లెక్స్‌లో గురువారం జరిగింది. భిన్నమైన సమూహాన్ని ఒకచోట చేర్చింది. గురువారం నాడుయూరోపియన్ పొలిటికల్ కమ్యూనిటీ ప్రారంభ శిఖరాగ్రసదస్సులో పొరుగు దేశంపై యుద్ధం విషయంలో రష్యా ఒంటరితనాన్ని తేటతెల్లం చేసింది. ఫ్రెంచ్‌ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మాట్లాడుతూ రాజకీయ సమన్వయానికి ఒక వేదిక ఏర్పాటైంది. ఇది యూరప్ దేశాల మొదట ఐక్యత సందేశాన్ని పంపుతుంది అని అన్నారు. ఐరోపాను ప్రభావితం చేసే పరిస్థితులపై ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడం మొదట లక్ష్యమని అన్నారు. బెల్జియం ప్రధాని అలెగ్జాండర్ డిక్రూ మాట్లాడుతూ మీరు ఇక్కడ హాజరును పరిశీలిస్తే మీకు ఈ సమావేశ ప్రాముఖ్యత కనిపిస్తుంది అని రష్యానుద్దేశించి పేర్కొన్నారు. బెలా రస్,రష్యా అనే రెండుదేశాలు మినహా మొత్తంయూరో పియన్ ఖండం అంతా ఇక్కడ ఉంది. కాబట్టి ఆ రెండు దేశాలు ఎంత ఒంటరిగా ఉన్నాయో తేటతెల్లమవు తోందన్నారు. ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వ్లాడిమర్ జెలెన్స్కీ తమ వీడియో సందేశంలో మాస్కోను శిక్షించాలని, తమకు అయుధ సరఫరాను పెంచాలని యూరప్‌ను కోరారు. ఇక్కడ ఇప్పటికిపుడు ప్రాథమికనిర్ణయం తీసుకోవాలని నేను మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు.

## ప్రపంచంలోనే అత్యధికంగా ఆఫ్రికాలో ఆత్మహత్యల రేటు



కాంగో: ఆఫ్రికాలో ఆత్మహత్యల రేటు ప్రపంచంలోనే అత్యధికమని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ప్రపంచంలో అత్యధికంగా ఆత్మహత్యలు జరుగుతున్న 10 దేశాల్లో ఆరు ఆఫ్రికాదేశాలు ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలోప్రతి ఆత్మహత్యలు ఇతరప్రాంతాల కంటే ఐదవ వంతు కంటే ఎక్కువగా ఉన్నాయని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది."ఆఫ్రికాలో సంవత్సరానికి 100,000 మందికి 11మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది ప్రపంచ సగటు లక్షకు తొమ్మిది మంది కంటే ఎక్కువ అని ప్రముఖ వార్తాసంస్థ తెలిపింది. ఉరి వేసుకోవడం, పురుగుమందుల తాగడం, విషప్రయోగం ద్వారా ఎక్కువమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ సమస్యపై అవగాహన కోసం ఏజెన్సీ ఒక విజ్ఞప్తిని ప్రారంభించింది. ఆత్మహత్య అనేది ఒక ప్రధాన మానసిక సమస్య, ఆత్మహత్య ద్వారా జరిగే ప్రతి మరణం ఒక విషాదం, దురదృష్టవశాత్తు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ఆత్మహత్య నివారణకు చాలా అరుదుగా ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రాంతీయ డైరెక్టర్ మత్షిడిసో మోయిటీ అన్నారు. ఆఫ్రికాలో ప్రతి 5లక్షల మంది నివాసితులకు సగటున ఒక మానసిక వైద్యుడు మాత్రమే ఉన్నారు, డబ్ల్యుహెచ్‌ఓ సిఫార్సు కంటే 100 రెట్లు తక్కువ నిష్పత్తిలో ఇక్కడ డాక్టర్లు ఉన్నారు. ఆఫ్రికాలో మానసిక ఆరోగ్యంపై పెడుతున్న ఖర్చు తలకు 50 సెంట్ల కంటే తక్కువ. ఐక్యరాజ్య సమితి సిఫార్సులలో ఇది నాలుగో వంతు కంటే తక్కువగా ఉంది.

# వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత : జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 6: ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న జగన్ సర్కార్‌ను ప్రజలు నమ్మడం లేదని రోజు రోజుకు వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని టీడీపీ రాష్ట్ర పాధ్యక్షుడు, సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. గురువారం కాకినాడ జిల్లా మన్యంవారిపాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మీసాల వీర వెంకట సత్యనారాయణతో పాటు ఆయన అనుచరులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గొరపాటి చిన్న వెంకటేశులు, మల్లు వలసల చిన్నారావు, కన్నూరి రాజు, కానూరి అప్పన్న, మానెల్లి రమణ, దండ్రు వెంకటేశ్వర్లు తదితరులు సైతం పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డిని ప్రజల నమ్మటం లేదని రాబోయే ఎన్నికల్లో 175కి 175 సీట్లు వస్తాయని జగన్‌రెడ్డి కలలు కంటున్నారని, వాస్తవానికి వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 25 సీట్లు కూడా రావడం కష్టమేనని నెహ్రూ వ్యాఖ్యానించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం తధ్యమని, టీడీపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోట్రు రాముడు, మరోతి సూర్యచంద్ర, బొడ్డు ఎరక రాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది మందికి శాపంగా మారిన జగన్ సర్కార్ చేతగానితనం



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 6: జగన్‌రెడ్డి సర్కార్ చేతగానితనం మూలంగా లక్షలాది మంది అనేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉ మామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్‌కు కనీస నీటి సరఫరా చేయలేని జగన్ సర్కారును ఏమనాలని మండిపడ్డారు. వైఎస్ఆర్‌సీపీ తన మూడున్నరేళ్ల పాలనలో ఎయిమ్స్ కోసం ఏం చేసిందో చెప్పగలదా? అని దేవినేని ప్రశ్నించారు. రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఆయన... గ్రామంలోని సమస్యలపై ప్రధానంగా చర్చించారు.

● వెంటనే ఎయిమ్స్‌కు నీరు సరఫరా చేయండి

అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చానని ప్రకటనలు గుప్పిస్తున్న జగన్.. తొలుత మంగళగిరి ఎయిమ్స్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ.. పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఎయిమ్స్‌కు భూములిచ్చి, వసతులు కల్పించి మంగళగిరి ఎయిమ్స్‌ను ప్రతిష్ఠాత్మక సంస్థను సిద్ధం చేశామని అన్నారు. అటువంటి సంస్థ పెరిగిన తమ అవసరాల కోసం అదనంగా నీటి వనరులను సమకూర్చాలని లేఖలు రాసినా.. పరిష్కరించకపోవటం జగన్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆక్షేపించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్‌కు కనీస నీటి సరఫరా చేయలేని జగన్ సర్కారును ఏమనాలని మండిపడ్డారు. స్వయంగా కేంద్ర మంత్రులు సైతం నీటి వసతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా.. సీఎం జగన్ స్పందించలేదన్నారు. వైఎస్ఆర్‌సీపీ తన మూడున్నరేళ్ల పాలనలో ఎయిమ్స్ కోసం ఏం చేసిందో చెప్పగలదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలిజ కులస్తులపై కక్ష సాధింపు తగదు

కుప్పం (చైతన్యరథం) అక్టోబర్ 6: బలిజల కులస్తులపై అక్రమ కేసులు, దాడులు చేస్తే రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని కుప్పం బలిజ సంఘం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బుధవారం కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ గత నెలలో మాజీ ముఖ్యమంత్రి, కుప్పం ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణల నేపథ్యంలో కుప్పం నియోజకవర్గంలో అధిక సంఖ్యలో బలిజలపైనే పోలీసులు కేసులు నమోదైయ్యాయని, వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కక్ష సాధింపుతో పలుమార్లు అనేక విధాలుగా బలిజలపైన దాడులు సైతం జరిగాయన్నారు. రాజకీయా పార్టీల విషయంలో ఎవరి అభిమానం వారిదని, ఎవరికీ రాజకీయాలు శాశ్వతం కాదని, ఇలా కుల వివక్ష చూపడం తగదన్నారు. విచక్షణ రహితంగా ఏ మాత్రం ముందు వెనుక ఆలోచన చేయకుండా, మంచి చెడు చూడకుండా దాదాపు అన్యాయం వైపు నిలబడి బలిజ



కులస్తులను టార్గెట్ చేస్తూ ఎవరైతే ఆక్టివ్‌గా ఉన్నారో వాళ్ళని అనగదొక్కతేనే వైసీపీకు సంబంధించిన వాళ్ళ ఆగడాలను ముందుకు తీసుకోపోగల్గుతామనే ఉద్దేశంతో బలిజల పైన అత్యధిక కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ కుల పెద్దలు గోపీనాథ్, త్రిలోక్ నాయుడు,సత్యేంద్ర శేఖర్, ఆర్ ఆర్ రవి,కౌన్సిలర్ సోము శేఖర్,వెంకటరమణ (నాను), దేవా,కంగుంధి మంజునాథ్, రాజేంద్ర, హెమేష్, లోకేష్, సుగుణమ్మ, అనసూయమ్మ, హర్ష, ధర్మ, తేజ, సత్యనారాయణ, సోము తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరుమార్పు అర్థంలేనితనం: మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 6: వైద్య విశ్వవిద్యాలయానికి కుట్రపూరితంగా ఎన్టీఆర్ పేరును మార్చి వైఎస్సార్ పేరును పెట్టడాన్ని నిరసిస్తూ అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆరో రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి దీక్షను ప్రారంభించగా, చల్లపల్లి మండలానికి చెందిన టీడీపీ నేతలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్సార్ వైద్య విశ్వవిద్యాలయంగా పేరు మార్చడం వలన వైద్య విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి చేయడమే తప్ప, రాష్ట్ర ప్రజలకు కానీ, వైసీపీ పార్టీ వారికి కానీ ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీకి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పేరును పెట్టగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా ఎన్టీఆర్ పేరుకు ముందు డాక్టర్ అని చేర్చి తమ గొప్పతనాన్ని చాటుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎంతమంది ముఖ్యమంత్రులు వచ్చినప్పటికీ, పేర్లు మార్చడం జరగలేదని, గొప్ప గొప్ప వ్యక్తుల పేర్లు మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కి మాత్రమే దక్కుతుందన్నారు. దసరా పండుగ రోజున రాష్ట్రం బాగుండాలి, రాష్ట్ర ప్రజలు బాగుండాలి అని దేవుళ్ళకు పూజలు చేయకుండా రాష్ట్రంలో వికేంద్రీకరణ జరగాలి అని వైసీపీ నాయకులు పూజలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఇదే దేవాలయాల నుండి పూజలు చేసి, ఇక్కడి మట్టిని అమరావతి రాజధాని శంఖుస్థాపనకి తీసుకుని వెళ్లారని, ఆనాడు వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా మేము రాజధానికి అనుకూలం అంటూ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల అంశం తీసుకుని రావడం దురదృష్టకరం అని అన్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఉంటే.. పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వారికి స్వేచ్ఛగా అమలుపరిచే పరిస్థితిని కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుండి పంచాయతీలకు నిధులు ఇవ్వకపోగా, కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం వెనక్కు లాగేసుకుని ఖర్చు పెట్టిన ఘనత జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీల మీద దృష్టి పెట్టిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని, గ్రామాలలో దాదాపు 80 శాతం సిమెంట్ రోడ్లు వేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టిపెట్టాలని, వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గానగంధర్వుడు బాలుకు అగౌరవం

## ● ఎస్పీ బాలు విగ్రహం తొలగింపు దుర్మార్గం: జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 6: గానగంధర్వుడు , మహనీయుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని తొలగించి మరుగుదొడ్డిలో పడవేసి జగన్ రెడ్డి ప్రభుత్వం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీశాడని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరులోని మదర్ తెరిసా సెంటర్లో కళాదర్బార్ సంస్థ ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని అనధికారిక పేరుతో మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమన్నారు. అలాగే గుంటూరులోని అమరావతి రోడ్‌లో బీసీ రిజర్వేషన్ సాధకుడు బిపి మండల్ విగ్రహం ఏర్పాటు చేయగా వైసిపి ఆ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. గత ఏడాది జూన్ ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని తొలగించడానికి ఆయన తప్పుపట్టాడు. గుంటూరు నగరంలో సుమారు 200 పైగా విగ్రహాలు ఉండగా ట్రాఫిక్ అడ్డంగా ఎన్నో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండగా తొలగించకుండా ఎస్పీ బాలసుబ్రమణ్యం, బీపీ మండల్ విగ్రహాలు అడ్డొచ్చాయని ప్రశ్నించారు. తెలుగు తమిళ్ కన్నడ హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడి అనేక రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి ఎస్పీ బాలసుబ్రమణ్యం అని అలాంటి మహనీయుని విగ్రహాన్ని తొలగించడం కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బ తీయటమేనన్న. రాష్ట్రంలో పాలన చేతకాక జగన్ రెడ్డి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిత్యవసర ధరలు పన్నులు ప్రజాసమస్యల వ్యతిరేకతతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడితే ఇట్టాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవమైన ఎన్టీఆర్ పేరును యూనివర్సిటీకి తొలగించడం, బీసీల ఆత్మగౌరవ సాధకుడైన బీపీ మండల విగ్రహం తొలగించడం, అనేక రాష్ట్రాల ప్రజల గర్వకారణమైన ఘనగంధర్ రోడ్డు ఎస్పీ బాలసుబ్రమణ్యం పోల్చడం తెలుగు రాష్ట్రాల ప్రజల ఆత్మవిమానంపై జగన్ రెడ్డి దెబ్బకొట్టడమేనని అన్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని కూల్చేసిన చోటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పొరపాటు చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలి

## ● శ్రేణులకు బచ్చుల అర్జునుడు పిలుపు

గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 6: గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పార్టీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటివద్ద గ్రామ చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలోని కార్యకర్తలను నాయకులను చైతన్యం చేయటం, గ్రామస్థాయిలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామాలలో వైసీపీ ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రామాలలో తెలియజేయడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడ్డళ్ళ చిన్న రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, దండు సుబ్రహ్మణ్యంరాజు, మాదు శివరామ్ ప్రసాద్, గంపా శ్రీనివాస్ యాదవ్,



జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు పొదిలి లలిత, గుంటక సుబ్బారెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, కందుల లీలాకృష్ణ, బోకినాల తిరుపతిరావు, మాదు రాంబాబు, మాధవరావు, కేశవరెడ్డి, యనగంటి వెంకటేశ్వరరావు, నూతలపాటి బాబురావు, అంగజాల శివయ్య, ఈడే పోతురాజు, ముత్తయ్య, సోములు, మాదు శ్రీనివాసురావు, మీరంపల్లి రాంబాబు, నరసింహారావు, శంకర్ రెడ్డి, హనుమంత రెడ్డి, సుంకర శివాజీ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి

## ● కూన రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



ఆమదాలవలస (చైతన్యరథం) అక్టోబర్ 6: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై ఆమదాలవలసలో టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం జగన్ తుగ్లక్ చర్యలు తీసుకుంటున్నారని, వాటిని అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడం జగన్ నిరంకుశత్వానికి పరాకాష్ట అన్నారు. 25 ఏళ్ళుగా కొనసాగుతున్న పేరును... ఇప్పుడు ఎందుకు మార్చాల్సివస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ కొత్త సాంప్రదాయాలకు శ్రీకారం చుడుతున్నారని, ఎన్టీఆర్ జోలికి వస్తే జగన్ ఇంటికే పరిమితమవుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి తన పతనాన్ని తానే ప్రారంభించుకున్నారన్నారు. ఎన్టీఆర్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా పేరు మార్పు అనేది జరగలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగానికి ప్రత్యేక గుర్తింపు తేవాలన్న ఆలోచనలో భాగంగానే హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ నెలకొల్పారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే కడప జిల్లాకు వైఎస్ పేరును తొలగించే ఆలోచన జగన్మోహన్‌రెడ్డి కలిపిస్తున్నారని అన్నారు. హెల్త్ యూనిర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపుపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. యూనివర్సిటీ పేరు మార్పు హేయనీయమైన చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

విజయనగరం: 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా టీడీపీ అభ్యర్థులను గెలిపించే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని శ్రేణులకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు సూచించారు. గురువారం విజయనగరంలోని అశోక్ గజపతిరాజు బంగ్లాలో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గురువారం టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ గెలువు కోసం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పక్కా ప్రణాళిక రచించారని, అందులోభాగమే క్లస్టర్, యూనిట్ ఇనఛార్జ్‌ల నియామకమన్నారు. పదవుల కోసం పనిచేస్తున్నట్లు భావించరాదని, పార్టీ మీద నమ్మకంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఏ నేత బలంగా ఉన్నా, ప్రభుత్వాన్ని ఎవరు నిలదీస్తున్నా వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇంకా చాలా



మంది నేతలు చైతన్యం కావాల్సి ఉందన్నారు. ఓటర్ల జాబితాలో వేల ఓట్లు నకిలీవి ఉన్నాయని, వాటిని తొలగించాలన్నారు. పార్టీలో చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని సూచించారు. మరికొన్ని రోజుల్లో పంచాయతీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

# కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఇంటింటికి టీడీపీ

● మచిలీపట్నంలో రెండో రోజు యాత్ర చేపట్టిన మాజీ మంత్రి



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 6: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, నిత్యావసర ధరలు భారీగా పెంచి ప్రజల్ని వీక్కుతింటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గం గిలకలదిండి గ్రామంలో రెండో రోజు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అరాచక పాలనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, జగన్‌రెడ్డి దోపిడీ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ ఇన్‌ఛార్జ్ వటపల్లి రమేష్, జిల్లా మత్స్యకార సంఘ మాజీ అధ్యక్షులు కొక్కిలిగడ్డ రమేష్, 27 డివిజన్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ వసంతరావు, లంకె స్వామి, కిషోర్, భగవాన్ మరియు మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని సాగనంపే రోజు దగ్గరలోనే ఉంది

● పెదవేగిలో చింతమనేని ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



దెందులూరు (చైతన్యరథం) అక్టోబర్ 6: నిత్యావసర సరుకుల పెరుగుదలతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతోందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గురువారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం నిత్యావసర సరుకులపై భారం మోపి వైసీపీ కార్యకర్తల జేబులు నింపు తోందని దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రభుత్వం సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతున్నట్లు వివరించారు. బడుగు, బల హీన వర్గాల సంక్షేమానికి శ్రమించే చంద్రబాబు నాయుడును విమర్శించడం మానుకొని అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేయడానికి కలిసికట్టు గా మనందరం టీడీపీకి ఓటు వేయాలన్నారు. ఈ మేరకు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన జ్యోతుల నవీన్‌కుమార్ పాదయాత్ర

● 2వ రోజు కిర్లంపూడి మండలంలోని గ్రామాల్లో పర్యటన



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 6: తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ చేపట్టిన పాదయాత్ర 2వ రోజు కిర్లంపూడి మండలం, బూరుగుపూడి గ్రామం నుంచి మొదలై సోమనాయనపేట మీదగా పాలెం, గోనేడ గ్రామం వరకు చేరింది. అనంతరం గురువారం రాత్రి గోనేడు గ్రామంలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువత కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఇంటి వద్ద రాత్రి బస చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గోనెడ గ్రామం నుంచి రామచంద్రపురం, తామరాడ సుందరాయనపాలెం ఎస్ తిమ్మాపురం గ్రామాలు మీదగా పాదయాత్ర చేపట్టనున్నారు. శుక్రవారం రాత్రికి భూపాలపట్నం రాత్రి బస చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పిల్లల చేతుల్లో పుస్తకాలు బదులు గంజాయి ప్యాకెట్లు!

: గద్దె రామ్మోహన్



విజయవాడ: గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రరాష్ట్రంలో గంజాయి విక్రయాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని, చివరికి స్కూలు పిల్లల చేతిలో కూడా గంజాయి ఉండేలా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగు తోందని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కార్యాలయంలో డివిజన్ కమిటీ సమావేశంలో గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు, ఓటర్ వెరిఫికేషన్, డివిజన్లోని సమస్యలపై చర్చించారు. అనంతరం గుణదల హరిజన వాడకు చెందిన కొమ్మూరు దుర్గకు ఇంటి మరమ్మతులు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు - నేడు పేరుతో పాఠశాలల్లో గొప్ప మార్పులు చేశామంటూ చెబుతున్నారని, ఆయన చేసిన మార్పుల్లా పిల్లల చేతిలో పుస్తకాలకు బదులు గంజాయి ఉంచడమేనన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం శాంతిభద్రతలను భ్రష్టుపట్టించిందని, దాని ఫలితమే 13 యేళ్ళ పిల్లల సైతం గంజాయి సేవించడం మరియు విక్రయాలు చేయడం జరుగుతుందన్నారు. విజయవాడ నగరంలో ఏ కాలనీకి వెళ్ళిన ఖాళీగా ఉండే 100 గజాల స్థలంలో సైతం యువత విచ్చలవిడిగా గంజాయి సేవిస్తున్నారని, ప్రశ్నించిన వారిని పెద్దవారని కూడా చూడకుండా గంజాయి మత్తులో తిరగబడుతున్నారన్నారు. గంజాయి కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, సలిమిశెట్టి రాజామణి, వడ్లపాటి గోపాల కృష్ణ, మహమ్మద్ యూనిస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా టీడీపీ వైపే ఉన్నారు: సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



- టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు

సర్వేపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 6 : పట్టభద్రులంతా తెలుగుదేశం వైపే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శ్రేణుల్ని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, ఓటరు పరిశీలన తదితర అంశాలపై మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, ఇన్‌ఛార్జ్‌లు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, అడపాల సుధాకర్‌రెడ్డి, అక్కెం సుధాకర్‌రెడ్డిలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... మూడేళ్లలో నిరుద్యోగులకు, రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని పట్టభద్రులు గర్తించారని, అందుకే వారంతా తెలుగుదేశం వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపడంలో విఫలమైందని, నారా లోకేష్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో బహుళజాతీయ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక యువతకు ఉద్యోగాలు లేవు.. ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. నిరుద్యోగులకు తిరిగి ఉద్యోగాలు కల్పించాలంటే మళ్లీ టీడీపీ అధికారంలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి గ్రామంలో 2019 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన పట్టభద్రులందరితో ఓటుకు దరఖాస్తు చేయించాంచాలని, విద్యావంతుడు, కష్టపడి పనిచేసే తత్వం కలిగిన కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం అందరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు న్యాయం చేయడానికి కూడా మనసు రాదా?

- పర్యాటక శాఖ మంత్రి ఏం చేస్తున్నారు? : బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 6: దేశం మొత్తం ఆనందంగా దసరా వేడుకల్లో ఉంటే బాపట్ల సూర్యలంక బీచ్‌లో విజయవాడలోని సింగ్‌నగర్‌కు చెందిన ఆరుగురు వ్యక్తులు గల్లంతైనా ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకరమని, పర్యాటక శాఖ మంత్రిగా ఉన్న రోజా ఏం చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. పర్యాటక ప్రాంతంగా ఉన్న సూర్యలంక బీచ్‌లో కనీస భద్రత ప్రమాణాలు ప్రభుత్వం పాటించడం లేదన్నారు. ఆరుగురు వ్యక్తులు చనిపోయినా ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని, ఘటనపై స్పందించాల్సిన మంత్రి రోజా తన బాధ్యతలు మరిచి టీవీ షోలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. చనిపోయిన కుటుంబాలను ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కరూ కూడా వచ్చి పరామర్శించకపోవడం దారుణమని, బాధితులకు అండగా ఉన్న టీడీపీ కార్యకర్తలపై తిరిగి ప్రభుత్వం కేసులు పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని, రాష్ట్రంలో పరిపాలన గాలికొదిలేసి, ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని బోండా ఉమా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, చాగర్లమూడి శ్రీనివాసరావు, ఘంటా కృష్ణమోహన్, పిరియ సోమేశ్వరరావు, ఆళ్ల తారక రామారావు, కోలా దుర్గారావు, దాసరి దుర్గారావు, శ్రీనివాస గుప్తా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మన లక్ష్యం

- శ్రేణులకు వెంకటగిరి పార్టీ సమీక్షా సమావేశంలో టీడీపీ నేతల పిలుపు



వెంకటగిరి (చైతన్యరథం) అక్టోబర్ 6: వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ నేతలు కురుగొండ్ల రామకృష్ణ, మాజీ మంత్రి వరసా వెంకటరత్నంలు పిలుపునిచ్చారు. గురువారం డక్కిలి మండల సమీక్షా సమావేశంలో భాగంగా 27 పంచాయితీల వారీగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య, డక్కిలి మాజీ ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, డక్కిలి మండల కమిటీ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ నాయకులు, తిరుపతి పార్లమెంట్ అనుబంధ కమిటీ నాయకులు, రాష్ట పార్టీ ఐటీడీపీ నాయకులు, మండల ఐటీడీపీ నాయకులు, మండల అన్ని అనుబంధ కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మండల సీనియర్ నాయకులు, రైతు కమిటీ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త పన్ను వేసిన చెత్త సీఎం జగన్‌రెడ్డి

- మంగళగిరిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు





మంగళగిరి (చైతన్యరథం) అక్టోబర్ 6: చెత్తపన్ను వేసిన చెత్త సీఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయడారని టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. మంగళగిరి పట్టణ 28వ వార్డు, బాపనయ్యనగర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు మాట్లాడుతూ... జగన్ ఛాన్స్ రాగానే రాష్ట్ర వనరులును, ప్రజల సొమ్మును దోచేస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలపై వేసిన పన్నుల భారాన్ని, కార్పొరేషన్లను నిర్వీరం చేసినా విధానాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఎక్కడా లేని విధంగా చెత్త పన్నుల భారాన్ని మోపిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చెత్త పన్ను విధింపు పట్ల ప్రజల నుంచి ఎన్ని చీత్కారాలు వచ్చినప్పటికీ, ఏమాత్రం సిగ్గు పడకుండా చెత్త పన్నును కొనసాగించటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మూడున్నర ఏళ్లలో నిత్యవసర సరుకులు భారం రెండింతలుగా పెరిగిందన్నారు. మరోవైపు ప్రజలకు ఉన్న ఉపాధిని కూల్చివేస్తూ, నెత్తిన పన్నుల భారాన్ని మోపారన్నారు. ఈ దుర్మార్గమైన అరాచక, నియంతృత, పాలనను, గత ఏ ప్రభుత్వాల కాలంలో ఎన్నడూ చూడలేదని, ఈ వైసీపీ పాలనకు చమర గీతం పాడాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజవర్గ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ కార్యనిర్వాణ కార్యదర్శిలు చింత వెంకటేశ్వరరావు, మున్నా వెంకట శివాజీ, మోడీ తిరుపతయ్య, పట్టణ కమిటీ కార్యదర్శులు బైరబోయిన శ్రీనివాస్, కొదమల సైమన్, పట్టణ ఎసి సెల్ అధ్యక్షులు దిండ్ల సత్యానందం, ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లూరి చిరంజీవి, కార్యదర్శి వనమా సురేష్, పట్టణ యువత కార్యదర్శి వంగర హనుమాన్, పట్టణ మైనార్టీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి సహిద్ ఖలీల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరువీధుల బాపనయ్య , 28వ వార్డు నాయకులు తురక వీరశేఖర్, కొప్పురి రాంబాబు, దిండ్ల కోటేశ్వరరావు, దిడ్ల నీలాంబరం, మేడిది నాగార్జున, ఉస్మాన్ గని, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెత్త పన్ను కట్టకపోతే ఫించన్ డబ్బు నుండి కటింగ్



## స్కూళ్లు, టాయిలెట్లు నిర్వహణకు అమ్మఒడిలో 2వేలు కోత



# దేవుడి దయతో డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి గుంజుకోగలుగుతున్నాం




వైజాగ్ స్టీల్
WELCOME
VIZAG STEEL
ఫర్ సేల్
AP Cabinet gives final nod for govt stake sale in Gangavaram port to Adani for ₹120/share
August 08, 2021 - Updated 08:13 pm IST | Mumbai, Aug 08
వీళ్ళ వల్ల ఉత్తరాంధ్రకు వచ్చిన ప్రయోజనం ఏమైనా ఉందా?
A వీళ్ళ మొఖం
B లేదు
మీ అభిప్రాయాన్ని కామెంట్ల ద్వారా తెలపండి